క్లుప్తంగా

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ పరిశీలన



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ గౌతమి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్‌వైజర్ రవీంద్ర, డీపీఓ ప్రభాకర్ రావు, ఎన్నికల విభాగం డీటీ కనకరాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

3 నుంచి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్



పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

రాప్తాడు: కర్నూలులోని రావూరి గార్డెన్స్ వేదికగా ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకూ జరిగే రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని తహసీల్దార్ సి.మునివేలు, ఎంపీడీఓ సాల్మన్ తెలిపారు. మంగళవారం రాప్తాడులో మత్స్యశాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. డీటీ లక్ష్మీ నరసింహ, ఈఓఆర్డీ నరసింహారెడ్డి, సర్పంచు సాకే తిరుపాలు, పంచాయతీ కార్యదర్శులు పెద్ద శ్రీనివాసులు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ కామాక్షి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం



మాట్లాడుతున్న డీవీఈఓ వెంకటరమణనాయక్

అనంతపురం ఎడ్యుకేషన్: చదివే బాలికలకు వివాహాలు చేస్తూ పిల్లలను కష్టాల్లోకి నెట్టుతున్నారని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ సమితి, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కొత్తూరు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 'బాల్య వివాహాలు అరికట్టడం, విద్యార్థి దశలో మాదక ద్రవ్యాలు వాడకంపై కలిగే దుష్పరిణామాలు' పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు హాజరయ్యారు. డీవీఈఓ వెంకటరమణ నాయక్, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, ఆర్ఐఓ సురేష్‌బాబు, సెబ్ ఇన్‌స్పెక్టర్ నరసానాయుడు మాట్లాడారు.

4 నుంచి చాగంటి ప్రవచనాలు

అనంతపురం కల్చరల్: ప్రఖ్యాత ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు చాగంటి కోటేశ్వరరావు ఈనెల 4,5 తేదీల్లో అనంతలో ప్రవచనాలు ఇస్తారు. ఈ మేరకు నిర్వాహకులు అప్పా సుధీర్ వివరాలు అందించారు. ధర్మర్ధిని ట్రస్టు ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ కాలేజ్ మైదానంలో రోజూ సాయంత్రం 6 గంటలకు ప్రవచనం ఉంటుందన్నారు.

'మాంటిస్సోరి' విద్యార్థులకు పతకాలు



విద్యార్థులతో కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి

అనంతపురం ఎడ్యుకేషన్: ఔరంగబాద్‌కు చెందిన చైల్డ్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన డ్రాయింగ్, కాలిగ్రఫీ పోటీల్లో మాంటిస్సోరి విద్యార్థులు సత్తా చాటారు. బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత సి.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ డ్రాయింగ్ పోటీల్లో ఎల్‌కేజీ హృతిక్, 3వ తరగతి జి.నైనిక, 4వ తరగతి కె. ఉదయ్, 7వ తరగతి పి.శ్రావ్య, 10వ తరగతి కె.తీర్థశ్రీ, కాలిగ్రఫీలో 5వ తరగతి ఆర్.మోక్షిత్, 7వ తరగతి జి.మోక్షిత్‌సాయి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డెర్మటాలజీ విభాగంలో వైద్యుల ఇష్టారాజ్యం

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ల నిర్లక్ష్యం డెర్మటాలజీ వైద్యులకు వరంగా మారింది. ఓపీ సమయంలో రోగులకు సేవలందించాల్సిన వైద్యులు.. మెడికల్ రెప్‌ల మందుల కొనుగోళ్ల ప్రమోషన్లకు అవకాశం ఇస్తున్నారు. మంగళవారం డెర్మటాలజీ ఓపీలో వైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక డెర్మటాలజీ విభాగంలోనే కాదు సర్జరీ, ఆర్థో, గైనిక్, పల్మనాలజీ, చిన్నపిల్లల విభాగం, తదితర విభాగాల్లోనే ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఓపీ సమయంలో మెడికల్ రెప్‌లు ఆస్పత్రిలో దుకాణాలు తెరిచారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాంగా ఆస్పత్రిలోని వివిధ విభాగాలను రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్లు (ఆర్ఎంఓ)లు రౌండ్ ద క్లాక్ పర్యవేక్షించాల్సి ఉంది. ఆస్పత్రిలో నలుగురు ఆర్ఎంఓ స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్నా, వీరు కార్యాలయం నుంచి కదలని పరిస్థితి.

ఆదర్శప్రాయులు సర్దార్ వల్లభాయ్ పటేల్







జేఎన్‌టీయూలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వీసీ రంగజనార్దన, రాప్తాడులో ర్యాలీ చేస్తున్న అధికారులు, సిబ్బంది జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

అనంతపురం కార్పొరేషన్: భారత జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన కృషి మరువలేనిదని మేయర్ వసీం పేర్కొన్నారు. మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి మేయర్ పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లాబేగ్, కార్పొరేటర్లు టీవీ చంద్రమోహన్ రెడ్డి, అబూసలేహ, కమల్‌భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతి సమైక్యతకు కృషి చేసిన మహనీయుడు

అనంతపురం: దేశ సమైక్యత, సమగ్రత, రాజకీయ ఏకీకరణకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జేఎన్‌టీయూఏ వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన అన్నారు. భారత ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తాదివస్ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించారు. రెక్టార్ ప్రొఫెసర్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి. శశిధర్, ఎవాల్యుయేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేశవరెడ్డి, ప్రొఫెసర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

- ఎస్కేయూలోని ఇంజినీరింగ్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్, ప్రొఫెసర్ జీవీ రమణ, ప్రొఫెసర్ చిట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

= సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పి.రమ, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తహసీల్దార్ సి.మునివేలు, ఎంపీడీఓ సాల్మన్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని (పటేల్ జయంతి) ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయా కార్యాలయాల్లో పటేల్ జయంతితో పాటు ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి ర్యాలీగా స్థానిక బస్టాండ్ వరకు వెళ్లి అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీటీ లక్ష్మీ నరసింహ, ఈఓఆర్డీ నరసింహారెడ్డి, సర్పంచు సాకే తిరుపాలు, పంచాయతీ కార్యదర్శులు పెద్ద శ్రీనివాసులు, రమణా రెడ్డి, వీఆర్ఓ లక్ష్మన్న, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను ఆత్మకూరు గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ హేమలత, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి, పంచాయితీ సెక్రటరీ శిరీష, ఏఎన్ఎంలు అలివేలమ్మ, మల్లీశ్వరి, జూనియర్ అసిస్టెంట్ వాణి, మహిళా పోలీస్ అనురాధ, వీఆర్వో మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వన్నూరప్ప పాల్గొన్నారు.

పటేల్ జీవితం ఆదర్శప్రాయం

అనంతపురం టవర్‌క్లాక్: భారతావనిని ఏకతాటిపై నడిపించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని కాంగ్రెస్‌పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల వాసు, కార్యదర్శి కడియాల ఫక్రుద్దీన్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రామ్‌చరణ్ యాదవ్, నగర మైనార్టీ అధ్యక్షుడు శర్మాస్‌వలి, నాయకులు ఎండీ ఇమాం తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో వల్లభాయ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు



ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో...

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టండి

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, మరో ఐదారు నెలల్లో ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు, కాలువలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం ఎర్రనేలకొట్టాలో సీఎం ప్రత్యేక నిధులకు సంబంధించి రూ.47 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే భిన్నంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, కమిషనర్ భాగ్యలక్ష్మి, ఎంహెచ్‌ఓ డాక్టర్ గంగాధర్ రెడ్డి, డీఈ శేఖర్ పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

అనంతపురం కార్పొరేషన్: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. మంగళవారం డాక్టర్ కేఎస్‌ఏఆర్ గఫూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పారా మెడికల్ ఉద్యోగుల ఫ్రెషర్స్ డే జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం వేలాది వైద్య పోస్టులను భర్తీ చేసిందన్నారు. అనంతరం మినీ బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, డాక్టర్ కేఎస్‌ఏఆర్ గఫూర్ ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ అబ్దుల్ రజాక్, డాక్టర్ అర్షద్ అయూబ్ పాల్గొన్నారు.

ప్రమాదాలపై సరైన సమయంలో స్పందించాలి

- జిల్లా అగ్నిమాపకశాఖ సహాయ అధికారి కేజీ లింగమయ్య

ఆత్మకూరు: గ్యాస్ లీకేజులుగానీ, ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడుగానీ సరైన సమయంలో సిబ్బంది స్పందిస్తే ఎలాంటి ప్రమాదాన్నయినా అరికట్టొచ్చని జిల్లా అగ్నిమాపకశాఖ అసిస్టెంట్ అధికారి కేజీ లింగమయ్య తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండలం పి.యాలేరు గ్రామం సమీపంలో హెచ్‌పీసీఎల్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగితే సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. పైప్ లైన్ వెళ్లిన గ్రామాల్లో హెచ్‌పీసీఎల్ సంస్థ వారి ఫోన్ నంబర్లు కాని, టోల్ ఫ్రీ నంబర్లుగానీ ఏర్పాటు చేయాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వాక్టెస్ కేశవులు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని శోభారాణి, తహసీల్దార్ షర్మిల, ఎంపీడీఓ రఘునాథ్, డాక్టర్ సబిహా సుల్తానా, సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ఖాదర్‌వలి పాల్గొన్నారు.



మాక్ డ్రిల్‌లో భాగంగా లీకేజీ అయిన గ్యాస్‌ను కంట్రోల్ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బాధిత కుటుంబానికి పరిహారం అందజేత

రాప్తాడు: మరూరుకు చెందిన రైతు కత్తేబాబు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. కత్తే బాబు ఆత్మహత్యతో ఆ కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూడాలని కత్తే బాబు భార్య కత్తే లక్ష్మీదేవి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి విన్నవించింది. స్పందించిన ఎమ్మెల్యే.. ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేందుకు కృషి చేశారు. ప్రభుత్వం రూ.7 లక్షలు కత్తే లక్ష్మీదేవి బ్యాంకు ఖాతాలోకి జమ చేసింది. మంగళవారం కత్తే లక్ష్మీదేవి అనంతపురంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నారాయణ స్వామి, నాయకులు మనోహర్ రెడ్డి, సి.గోపాల్, కదిరప్ప పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న కత్తే లక్ష్మీదేవి

బట్రేపల్లిలో 'యాత్ర-2' షూటింగ్

తలుపుల: యాత్ర-2 సినిమా షూటింగ్ మంగళవారం మండల పరిధిలోని బట్రేపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగింది. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆధారంగా మహి వి.రాఘవ్ దర్శకత్వంలో శివ మేకా నిర్మిస్తున్న ఈ చిత్రంలో వైఎస్సార్‌గా ప్రముఖ మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి.. వైఎస్ జగన్‌గా తమిళ స్టార్ జీవా నటిస్తున్నారు. హీరో జీవా, డైరెక్టర్ మహి వి.రాఘవ్, కో డైరెక్టర్ కార్తీక్, చిత్రబృందం షూటింగ్‌లో పాల్గొన్నారు.



యాత్ర-2 సినిమా షూటింగ్ సన్నివేశం

3న మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు: ఈ నెల 3న స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు, మండలంలోని ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

జిల్లాలోని చెరువులు నింపాలి

అనంతపురం అర్బన్: హంద్రీ–నీవా నీటితో జిల్లాలోని అన్ని చెరువులు నింపాలని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ కోరారు. మంగళవారం కలెక్టర్ ఎమ్.గౌతమిని కలెక్టరేట్‌లోని ఆమె చాంబర్‌లో శైలజానాథ్, కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న నీటి సమస్య, పంటల పరిస్థితిపై కలెక్టర్‌కు వివరించామన్నారు. తుంగభద్ర నుంచి జిల్లాకు రావాల్సిన వాటాను తేవాలన్నారు. హంద్రీనీవా నీటితో జీడిపల్లి రిజర్వాయర్ నింపిన తరువాత, పైనుంచి వచ్చే నీటిని పీఏబీఆర్ ద్వారా తరలించాలన్నారు. పీసీసీ అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, ఏపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ దాదాగాంధీ తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే శాశ్వత గుర్తింపు



రాఘవరెడ్డిని సత్కరిస్తున్న వీసీ రంగజనార్దన

అనంతపురం: ఉద్యోగులకు విరమణ తప్పనిసరి అయినా, వారు సంస్థకు చేసిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని జేఎన్‌టీయూ అనంతపురం వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన అన్నారు. జేఎన్‌టీయూఏలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వి. రాఘవరెడ్డి మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్, పాలకమండలి సభ్యుడు డాక్టర్ ఎం. రామశేఖర్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ మధుసూధన్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, సాకే నాగభూషణం, జనార్ధన రెడ్డి, మురళీమోహన్, రాఘవేంద్ర, జీఎన్‌పీ ఆచారి, రాజేష్, నరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న మద్యం బాక్సులు చూపుతున్న సెబ్ పోలీసులు

అనంతపురం క్రైం: జిల్లాలోకి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్ ఇంటెలిజెన్స్ విభాగం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురంలోని గుల్జార్ పేటలో ఉన్న సెబ్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ వెల్లడించారు. ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సెబ్ ఇంటెలిజెన్స్ విభాగం సీఐ నరసానాయుడు, సిబ్బంది మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో కర్ణాటకలోని గౌరిబిదనూరు నుంచి ఆత్మకూరు మండలం మదిగుబ్బకు కారులో అక్రమంగా తరలిస్తున్న 15 బాక్సుల (1,440 టెట్రా ప్యాకెట్లు) మద్యం పట్టుబడింది. మద్యం తరలిస్తున్న అనంతపురంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన ఆదినారాయణ, హిందూపురం పట్టణానికి చెందిన నీరుగంటి గోవర్ధన్‌ను అరెస్టు చేశారు.

పంట కోత ప్రయోగాలు

ఆత్మకూరు: మండలంలోని తలుపూరులో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు ఏఓ సుచరిత తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ సుజిత, ఎంపీటీసీ ఓబులేష్, ఎంపీఈఓ భారతి తదితర రైతులు పాల్గొన్నారు.

మార్పులకనుగుణంగా అధ్యయనం చేయాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పి.భానుప్రసాద్

అనంతపురం: శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న అధునాతన మార్పులకనుగుణంగా నూతన అంశాల అధ్యయనం చేయాలని రీసోర్స్ పర్సన్, సాఫ్ట్‌వేర్ నిపుణుడు డాక్టర్ పి. భానుప్రసాద్ అన్నారు. మంగళవారం అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ ఫైనలియర్ విద్యార్థులకు అగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ అనంతరాముడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మూర్తి రావు ఖోకలే, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సురేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్య భద్రత



జగనన్న సురక్ష కిట్లు విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రాప్తాదురూరల్: అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లికాలనీ పంచాయతీ జాకీర్‌కొట్టాలులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల కాలనీల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, ఎంపీడీఓ పుల్లయ్య, డాక్టర్ మనోజ్, ఐసీడీఎస్ సీడీపీఓ ధనలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామ్మయాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు ధనుంజ య యాదవ్, సర్పంచ్ తేజస్విణి, ఎంపీటీసీ గాయత్రి దేవి, మండల యూత్ కన్వీనర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు కౌసల్య, సునీత, సుభాషిణి, శ్రీకల, శారద, పద్మావతి, షమీమ్‌బీ, సునంద, సచివాలయ సిబ్బంది , స్టోర్ డీలర్లు, వార్డు మెంబర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

సస్పెన్షన్, చార్జెస్ ఫ్రేమ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

అనంతపురం ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సస్పెన్షన్స్, చార్జెస్ ఫ్రేమ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని అనంతపురం, ఆత్మకూరు మండలంలో ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారని, మొదటి తప్పుగా భావించి ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరారు. అనంతపురం, ఆత్మకూరు మండలాల ఎంఈఓలు, నెర్మహా పాఠశాల హెచ్‌ఎంపై చార్జెస్ ఫ్రేమ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సూర్యుడు, ప్రధానకార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజనేయులు, కృష్ణమోహన్, ఫణిభూషణ్, సూర్యనారాయణగౌడ్, జయరాములు, కిశోర్, విరూపాక్ష గౌడ్ పాల్గొన్నారు.

అమరవీరుల సేవలు మరువలేనివి



రాప్తాడులో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న దృశ్యం

రాప్తాడు: పోలీసు అమర వీరుల సేవలు మరువలేనివని ఇటుకులపల్లి సీఐ నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి రాప్తాడులో పోలీసు అమర వీరులకు సంఘీభావంగా విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు అమరవీరులయ్యారన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గోవింద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది ఔదార్యం



సచివాలయ ఉద్యోగుల కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు

అనంతపురం కార్పొరేషన్: 38వ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ సంజీవ్‌రాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. వారందరూ పోగు చేసిన మొత్తాన్ని మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్యల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం అందించారు. అదనపు కమిషనర్ రమణారెడ్డి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లాబేగ్, తదితరులు పాల్గొన్నారు.

'నాభూమి - నాదేశం'లో అనంత యువత



నాభూమి- నాదేశం ముగింపు ఉత్సవాల్లో అనంత యువత

అనంతపురం కల్చరల్: దేశంలోనే ప్రతిష్టాత్మకంగా సాగిన మేరీ మాటీ మేరా దేశ్ ముగింపు ఉత్సవాల్లో అనంత యువత ఉత్సాహంగా పాల్గొని కేంద్ర మంత్రుల ప్రశంసలందుకున్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్ నేతృత్వంలో వివిధ విభాగాలకు నోడల్ ఆఫీసర్లగా వ్యవహరించిన జయమారుతి, జీవన్, సుంకర రమేష్ తదితరులు అనంత మట్టిని ఢిల్లీలో జరిగిన వేడుకల్లో సమర్పించారు.